


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 10 ఆగస్టు 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# అందరిలో... అదే టెన్షన్

## జడ్పీటీసీ ఉపఎన్నికల్లో పెరుగుతున్న ఉత్కంఠ



టీడీపీ-వైసీపీ నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు

కవ్వింపులు.. పరోక్ష హెచ్చరికలు

నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి : ఎస్వీ సతీష్‌రెడ్డి

వారిపైవారే దాడులు చేసుకుని మాపై నిందమోపే కుట్ర చేస్తున్నారు : టీడీపీ బీటెక్ రవి

పులివెందుల జడ్పీటీసీ ఎన్నికపై రోజురోజుకు ఉత్కంఠ పెరుగుతోంది. పోలింగ్ గడువు దగ్గరపడుతున్న కొద్ది అందరిలో ఆందోళన కలుగుతోంది. ఎన్నిక రోజు ఏం జరిగినా మాకు సంబంధం లేదని ఒకరు.. మాపై దాడులు జరిగితే వారే కారణం.. అంటూ టీడీపీ-వైసీపీ నేతలు ఒకరిపైఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. పరోక్ష హెచ్చరికలు చేసుకుంటున్నారు. కవ్వింపులకు దిగుతున్నారు. ఈ స్థానాన్ని దక్కించుకునేందుకు రెండు పార్టీలు హోరాహోరీ పోరాడుతున్నాయి. నేతల మధ్య ఆధిపత్యపోరు క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు చేరింది. గ్రామాల్లో విభజన రేఖ స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పుడు ఎం జరుగుతుందోనన్న టెన్షన్ కనిపిస్తోంది. నాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి అంటూ వైసీపీ రాష్ట్ర నాయకుడు ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి డీఐజీకి విజ్ఞప్తి చేస్తున్నారు.



పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక సందర్భంగా వారిపైవారే దాడులు చేసుకుని మాపై నింద మోపే కుట్ర చేస్తున్నారని టీడీపీ నేత మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. పోలింగ్ బూత్‌ల వ్యవహారం రాష్ట్ర ఎన్నికల కమీషన్ వరకు చేరింది. అయితే దీనిపై అధికార వర్గాల నుంచి ఉలుకుపలుకు లేదు. మరోవైపు ప్రచారం తారాస్థాయికి చేరింది. విజిటింగ్ లీడర్ల తాకిడి అధికంగా ఉంది.

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

ఈనెల 12న పులివెందుల జడ్పీటీసీ పోలింగ్ నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని గ్రామాలకు చెందిన పోలింగ్ బూత్‌లను మరో గ్రామానికి జంబ్లింగ్ విధానంలో మార్చారు. ప్రస్తుతం ఈ వ్యవహా రం వివాదస్పదంగా మారింది. తమకు అను కూలంగా ఉన్న బూత్‌లను ఉద్దేశ్యపూర్వకంగానే జబ్లింగ్ పేరుతో మరో పోలింగ్ కేంద్రానికి మారుస్తున్నారని ..మిగతా 2వపేజీలో



## ముద్దనూరు - సత్యసాయి

# రైల్వేలైన్ ప్రతిపాదనలు

105.31 కి.మీ. నూతన లైన్‌కు రూ.2,505.89 కోట్ల అంచనా

రైల్వేబోర్డు ఆమోదిస్తే తదుపరి చర్యలు..

కడప -బెంగుళూరు మార్గం ఇక అటకెక్కినట్లే?



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

రాష్ట్రంలో వివిధ మార్గాల్లో కొత్త రైల్వేలైన్ల నిర్మాణం, ప్రస్తుతమున్న లైన్ల విస్తరణకు కంద్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. మొత్తం 12 ప్రాజెక్టులకు సంబంధించి మొత్తం 1,336.60 కి.మీ. మేర రైల్వేలైన్ల నిర్మాణానికి ఆ శాఖ అధికారులు.. రైల్వేబోర్డుకు ప్రతిపాదనలు పంపారు. వీటికి రూ.32,982 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఇందులో కడప జిల్లాకు అనుబంధంగా గత ..మిగతా 2వపేజీలో

## ఓటర్లు తమ ఓటు హక్కును

# స్వచ్ఛందంగా వేసుకోవాలి

సమస్యాత్మకంగా ఉండే బూతుల వద్ద అధికంగా పోర్సు ఏర్పాటు

బూతుల వద్ద సీసీ కెమెరాలు డ్రోన్‌లతో నిఘా

పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎస్పీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ జరగబోవు ..మిగతా 2వపేజీలో

## కడప - బద్వేల్ ప్రధాన రహదారి పై...

# కూలిపోయిన బ్రిడ్జి

వెంటనే స్పందించిన బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్

అట్లూరు ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ

వాహనదారులకు ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు



2లో

# ముద్దనూరు - సత్యసాయి రైల్వేలైన్ ప్రతిపాదనలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిపాదించిన ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కి.మీ. రైల్వేలైన్‌కు డీపీఆర్ సిద్ధం చేశారు. రూ.2,505.89 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సర్వే పూర్తి కావడంతో బోర్డు ఆమోదించగానే ఈ లైన్ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దేశంలో రైల్వే విస్తరణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇప్పటికే వందేభారత్ వంటి రైళ్ళను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రతిపాదించిన కొత్తలైన్ల ఏర్పాటు, ఉన్నలైన్లలో రద్దీ దృష్టి విస్తరణపై రైల్వే బోర్డు దృష్టి సారించింది. అందులో భాగంగా రాష్ట్రంలో 12 ప్రాజెక్టులకు అధికారులు రైల్వే బోర్డుకు పూర్తిస్థాయి డీపీఆర్‌తో ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఇందులో కడప జిల్లాకు సంబంధించి ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 105.31 కి.మీ. రైల్వేలైన్‌కు డీపీఆర్ సిద్ధం చేశారు. రూ.2,505.89 కోట్ల మేర ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ లైన్ గత ప్రభుత్వం ప్రతిపాదించింది. వాస్తవానికి కడప-బెంగళూరు (266 కి.మీ.) రైల్వే లైన్ మంజూరైంది. ఈ లైన్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద ఇంకా రూ.1,163 కోట్లు చెల్లించాల్సి ఉంది. రూ.2,706 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ లైన్ నిర్మాణ వ్యయాన్ని 50:50 మేర పంచుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. ఈ ఏడాది మార్చి వరకు రూ.358 కోట్లు ఖర్చయింది. కడప-పెండ్లిమర్రి సెక్షన్ (21 కి.మీ.) వరకు మాత్రమే రైల్వేలైన్ పూర్తయింది. ఇప్పటివరకు ఏపీ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన రూ.1,353 కోట్లకుగాను రూ.190 కోట్లు డిపాజిట్ చేసింది. ప్రాజెక్టు వేగంగా పూర్తిచేయడానికి మిగిలిన వాటా చెల్లించాలని కేంద్రం కోరినా గత ప్రభుత్వం పెద్దగా స్పందించలేదని తెలుస్తోంది. దానికి తోడు 2021 జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్గంలో వేరే ఎలైన్మెంట్‌ను సూచించింది. దాని ప్రకారం ముద్దనూరు-పులివెందుల-ముదిగుబ్బ - శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం (105 కి.మీ.) మధ్య కొత్త లైన్ నిర్మించాలని కోరింది. దీంతో రైల్వే అధికారులు దీనిపై పూర్తి స్థాయి సర్వే చేసి ప్రస్తుతం బోర్డుకు సమర్పించారు. 105.31 కి.మీ ఈ లైన్‌కు రూ.2,505.89 కోట్లు ఖర్చు అవుతుందని డీపీఆర్‌లో పొందుపరిచినట్లు తెలుస్తోంది. దీన్ని ఆమోదిస్తే కడప వయా మదనపల్లి- బెంగుళూరు రైల్వే మార్గం అటకెక్కినట్లేనని స్పష్టంగా తెలుస్తోంది. కాగా ప్రస్తుతం రైల్వేబోర్డుకు ప్రతిపాదించిన వాటిలో.. 53.97 కి.మీ ఓబుళవారిపల్లి- రేణిగుంట మధ్య మూడో లైన్‌కు రూ.1,365.04 కోట్లు, ఓబుళవారిపల్లి-గుంతకల్లు మధ్య మూడో లైన్ 254 కి.మీ మేర రూ.3,606.70 కోట్లు, ఓబుళవారిపల్లి-గుంతకల్లు మధ్య నాలుగో లైన్ 256 కి.మీ మేర రూ.5,207.98 కోట్ల మేర ఖర్చు అవుతుందని అధికారులు ప్రతిపాదనలు సమర్పించారు. ప్రస్తుతం రైల్వే బోర్డు వీటికి ఆమోదం తెలిపితే ఇందులో 50 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.

# అందరిలో గుబులు?

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు, జిల్లా స్థాయిలో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరికి ఫిర్యాదు చేశారు. శనివారం మరోసారి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పైన జరిగిన హత్యాయత్నానికి నిరసనగా, పులివెందుల మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ బూత్ లను అధికారులు ఇష్టారాజ్యంగా మార్చడం పై నిరసనగా, అదేవిధంగా పులివెందులలో వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులను ఆపాలని, అక్రమ అరెస్టులు చేయకుండా పోలీసు అధికారులను ఆదేశించాలని, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకుండా స్వేచ్ఛగా వారి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలని, జడ్పీటీసీ ఉప ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వారి కార్యాలయం వద్ద వైసీపీ రాష్ట్ర నేతలు నిరసనకు దిగారు. అయితే దీనిపై ఎన్నికల కమీషన్ నుంచి ఎటువంటి స్పందన లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో వైపు పులివెందులలో టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి బీటెక్ రవి మీడియాతో మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులుగా వైసీపీకి అనుకూలమైన వారే నామినేషన్లు వేశారు. వారికి వారే దాడులు చేసుకుని మాపై నిందలు మోపాలని చూస్తున్నారని, ఇది సహించేది లేదని చెప్పారు. వైసీపీ కుట్రలను అడ్డుకుని తీరతామని చెబుతున్నారు. మరోవైపు వైసీపీ నాయకుడు ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి కూడా మీడియాతో మాట్లాడుతూ.. నాకు ప్రాణహాని ఉంది. ఈనెల 12న నాపై దాడి చేసే అవకాశం ఉందని. నాకు ముందస్తు సమాచారం ఉందని, అందువల్ల నాకు రక్షణ కల్పించాలని డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్‌కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి కూడా టీడీపీ నేతలు ఓటర్లను భయపెట్టేందుకు హింసకు పాల్పడే అవకాశం ఉందని పోలీస్ శాఖ గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా ఇరుపార్టీల నేతల్లో అందోళన కనిపిస్తోంది. అయితే ఇరుపార్టీల నేతలు పరోక్షంగా కవ్వింపులకు దిగుతూ.. హెచ్చరికలు చేసుకుంటున్నారు. ఎవరు ఎవరికి తగ్గడం లేదు. ఇప్పటికే పోలీస్ శాఖ గట్టి చర్యలు చేపట్టింది. ఎన్నికలకు 600 మంది భద్రతను వినియోగిస్తోంది. డ్రోన్ కెమెరాల నిఘాను వినియోగిస్తోంది. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ నిత్యం అధికారులతో మాట్లాడుతూ భద్రతను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతానికి పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

**తారాస్థాయికి చేరిన ప్రచారం..**

అయితే ఉప ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. టీడీపీ పక్షాన జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత మొదలు పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, పులివెందుల ఇంఛార్జి బీటెక్ రవి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డితో పాటు విజిటింగ్ నేతలు టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి పక్షాన ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరీతో పాటు నంద్యాల, అనంతపురం జిల్లాల ప్రజాప్రతినిధులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక వైసీపీ నుంచి ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డిలతో పాటు స్థానిక నేతలు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

# ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జడ్పిటిసిల ఎన్నికలను ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వేసుకోవాలన్నారు. పులివెందుల మండలంలో ఆరు పంచాయతీలో గాను 15 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. కాగా 10 పోలింగ్ బూతులు సమస్యాత్మకంగా ఉన్నాయన్నారు. సమస్యాత్మకంగా ఉండే బూతుల వద్ద అధికంగా పోర్టు పెట్టామన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు ప్రచారం చేసుకోవచ్చున్నారు ఐదు గంటల నుంచి బయట వ్యక్తులు కొత్త వ్యక్తులు ఎవరు కూడా గ్రామాలలో ఉండరాదు అన్నారు. బయట వ్యక్తులు రాకుండా చెక్ పోస్ట్ లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ముందస్తు చర్యగా అనుమానం ఉన్న వారిని గత ఎలక్షన్లలో సమస్యలు సృష్టిస్తున్న వారిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. బూతుల వద్ద సీసీ కెమెరాలు మరియు డ్రోన్ లతో నిఘా పెట్టామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు. డీఎస్పీ మురళి నాయక్ పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శనివారం కడప నగరం లో వివిధ కూడల్లో ట్రాఫిక్ సిఐ జావిద్ తమ సిబ్బందితో కలిసి వాహనదారులు రహదారి భద్రత నియమాలు గురించి అవగాహన కల్పించారు, వాహనదారులు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు రోడ్డు ప్రమాదాలు జరగకుండా సాధ్యమవుతుం దని తెలిపారు, ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేష న్ పరిధులలో కూడా జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడప కుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు, ద్విచక్ర వాహనాలు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# కడప - బద్వేల్ ప్రధాన రహదారి పై కూలిపోయిన బ్రిడ్జి

**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప - బద్వేల్ ప్రధాన రహదారి సిద్ధవటం అట్లూరు మధ్యనున్న ఫారెస్ట్ లో ఇటీవల కురిసిన వర్షాలకు శనివారం బ్రిడ్జి కూలిపోయింది వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వెంటనే స్పందించిన బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, అట్లూరు ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మ బ్రిడ్జి కూలిన ప్రదేశానికి చేరుకుని వాహన దారులు ప్రయాణించేందుకు ప్రత్యామ్నాయంగా రెండు జెసిబి లతో ప్రత్యేక రోడ్డును ఏర్పాటు చేశారు బద్వేల్ డిపో మేనేజర్ ప్రత్యామ్నా యంగా బద్వేల్ నుండి కడపకు ప్రయాణించే ప్రయాణికులకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా చిలకం, ఖాజీపేట మీదుగా కడపకు బస్సులను ఏర్పాటు చేశారు ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే స్పందించి ప్రత్యా మ్నాయంగా రోడ్డు వేయించిన బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ అట్లూరు ఎమ్మార్వో సుబ్బలక్షుమ్మలకు ప్రజలు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సోదర సోదరీ బంధానికి ప్రతీక రక్షాబంధన్ : బ్రహ్మకుమారీలు




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రక్షా బంధన్ పర్వదిన సందర్భంగా ఓం శాంతి నగర్ బ్రహ్మా కుమారీల సేవా కేంద్రం వారు కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ కు రాఖీ కట్టి, రాఖీ పండుగ విశేషతను తెలియజేశారు. ఈశ్వరీయ కానుకను రాజయోగిని బ్రహ్మకుమారి గీతా దీదీ, బ్రహ్మకుమారి సుశీల అక్కయ్య, బ్రహ్మకుమారి ఈశ్వరి అక్కయ్య, బ్రహ్మకుమారి ప్రదీప అక్కయ్య లు అందజేశారు. తదుపరి కడప జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ కు రాఖీ కట్టి ఈశ్వరీయ కానుకను అందజేశారు.ఓం శాంతి నగర్ లోని బ్రహ్మా కుమారీల సేవా కేంద్రం లోను రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు.

# ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్సిపి ధ్యేయం

**వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించండి**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమం వైఎస్ఆర్సిపి ద్యేయంగా పనిచేస్తారని అఖండ మెజార్టీతో పులివెందల వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ కోరారు, ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల మేరకు పులివెందలలో జడ్పిటిసి ఉప ఎన్నికల సందర్భంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జ్ పోచంరెడ్డి రామాంజుల నరేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పులివెందల వైయస్సార్సీపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అచ్చివెల్లి, ఎర్రబల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు, పులివెందుల ప్రజలంతా వైయస్సార్సీపి అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు..

# ఏపీకె ఫైల్స్ లింకులను ఎవరూ కూడా క్లిక్ డౌన్‌లోడ్ చేయరాదు

## ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు మీ చరవాణి కి మీకు సంబంధం లేని కొత్త యాప్స్ ను పంపితే వాటిని మీరు క్లిక్ చేయడం డౌన్లోడ్ చేయడం లాంటివి చేయవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని , గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు, డాక్యుమెంట్లు, ఏపీకే లాంటి ఫైల్‌లు ఓపెన్ చేయవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఏపీకే అంటే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజ్ ఫైల్స్) ద్వారా ప్రజల ఫోన్‌లను హ్యాక్ చేసి, వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ డేటా, ఫోటోలు మరియు డాక్యుమెంట్లను దొంగలిస్తూ, ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారన్నారు.

**మోసం చేయు విధానం**

నిందితులు వాట్సప్, టెలిగ్రామ్ ఫేస్బుక్, మెసెంజర్, ఇంస్టాగ్రామ్ ఎస్ఎంఎస్‌లా ద్వారా ఒక లింక్ పంపుతారు. డెలివరీ బాయ్ "రీఫండ్ లింక్", "డిజిటల్ కేవైసీ, ఎస్బిఐ రివార్డ్స్ అప్డేట్, "ఫ్రీ గిఫ్ట్", "అర్జెంట్ డాక్యుమెంట్, ఇ–చెలాన్, పి.ఎం. కిసాన్ వంటి పేర్లు గల లింక్‌తో వినియోగదారులను ఆకర్షిస్తారు. ఆ లింక్ ద్వారా ఏపీకేఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. వినియోగదారుడు దాన్ని యాప్ అనుకుని ఇన్‌స్టాల్ చేస్తాడు.ఆ యాప్ పెర్మిషన్స్ (అనుమతులు) అడుగుతుంది ఎస్ఎంఎస్, ఆక్సిస్సి బిలిటీ మొదలైనవి. ఇచ్చిన వెంటనే ఫోన్ పూర్తిగా సైబర్ నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్తుంది. ఫోన్‌లోని ఓటిపిలు, బ్యాంక్ ఖాతా వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డ్ సమాచారం నేరుగా నిందితులకు అందుతుంది. కొన్నిసార్లు యూపిఐ యాప్‌లను కూడా నేరుగా యాక్సెస్ చేసి ఖాతాల్లోని డబ్బును దొంగిలిస్తారు. అదనంగా, కొన్ని సందర్భాల్లో ఫోన్ కెమెరా, మైక్ యాక్సెస్ చేసి వ్యక్తిగత వీడియోలు, ఆడియోలు సే కరించి బ్లాక్‌మెయిల్‌కు కూడా చేయడానికి ప్రయత్ని స్తున్నారు. అమాయకులే లక్ష్యంగా పెట్టుకొని అంగ వైకల్యం ఉన్న వారు, వృద్ధులు, ఆన్‌లైన్ షాపింగ్ చేసే వినియోగదారులు, రైతులు నిరుద్యోగులు, విద్యా ర్థులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడే దానికి అవకాశం ఉందన్నారు, జిల్లా ప్రజలు సైబర్ నెరగాల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు మీకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని మీరు ఫోన్‌లో అనుమానాస్పద యాప్ ఇన్‌స్టాల్ చేసినట్లయితే వెంటనే ఆ యాప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేయా లన్నారు, మొబైల్‌ను రిసెట్ చేసి, ట్రస్ట్ చేసిన యాప్‌లను మాత్రమే తిరిగి ఇన్ స్టాల్ చేసుకోండి, ఫోన్‌లో భద్రతాపరమైన భరోసా ఇచ్చే యాప్ ఉపయోగిం చండి. ఎవరైనా జిల్లా ప్రజలు సైబర్ నేరగాల మోసానికి గురైయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. మీ దగ్గరలో గల పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహనతో ఉండాలి. నేటి మోసాలు ఆధునిక పద్ధతుల్లో జరుగుతు న్నాయి. వాటిని గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలి. జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

# వైభవం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో వున్న శ్రీ అవధూత దత్త పీఠం వారి సత్య నారాయణ స్వామి వారి దేవాలయం సముదాయంలో శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి దేవాలయంలోని రమా సహిత సత్యనారాయణ స్వామి వారి మూల విరాట్టులకు ప్రత్యేక గోక్షీర పంచా మృత అభిషేకాలు విశేష పుష్పాలం కరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులతో సామూ హిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అంద జేశారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహిం చారు.

# పేదల సాధికారతే లక్ష్యం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేదల సాధికారతే లక్ష్యంగా పి4 విధానంలో భాగస్వామ్యం కావాలని మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కోటవీధి సచివాలయం ఉద్యోగులు ఇతర అనుబంధ సంస్థలతో కలసి పి4 విధానం అమలుపై, భాగస్వామ్య సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సాధికారతే లక్ష్యంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పి4 విధానంలో పారిశ్రామికవేత్తలు స్వచంద సంస్థలు తదితరులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే వారికి ఓటు వేయండి

**యువకుడు ఉత్సాహవంతుడు హేమంత్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**ఇంటింటా ప్రచారంలో ఎంపీ అవినాష్ రెడ్డి**

పులివెందుల, మేజర్‌న్యూస్ : రానున్న జడ్పిటిసి ఎన్నికలలో యువకుడు ఉత్సాహవంతుడు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని తలంపుతో వైసిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి అభ్యర్థి హేమంత్ రెడ్డిలు వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో శనివారం ఇంటిట ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా ప్రతి గడపగడపకు వెళ్లి గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, పులివెందుల మండల పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో ఉన్న సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుత కూటమీ ప్రభుత్వ వైఖరిని వారు చెప్పే మాయ మాటలను ఎవరు నమ్మవద్దని, యువకుడు ఉత్సాహవంతుడు చిన్న వయసులోనే ప్రజలకు సేవలు అందించాలని తలంపుతో ముందుకు వస్తున్న హేమంత్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగారు. ఈ




కార్యక్రమంలో వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి


**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు పిలుపు.**

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా విస్తృత సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన యుటిఎఫ్ ఆఫీసులో జరిగినది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖలో జరగడం అభినందించదగ్గ విషయం అన్నారు. డిసెంబర్ 31,2025, జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులు పాటు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని తెలిపారు. ఐదు రోజులు జరిగే మహాసభలు చివరి రోజు నాలుగో తేదీ విశాఖలో పెద్ద ఎత్తున బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలు జయప్రదం చేయడానికి సిఐటియులో ఉన్నటువంటి అన్ని రంగాల , మండల నాయకత్వం ప్రతి కార్యకర్త, సభ్యుడు జయప్రదానికి కృషి చేయాలని తెలిపారు. దేశంలో కార్మిక వర్గం పై జరుగుతున్నటువంటి దాడిని చర్చించి, భవిష్యత్తులో ఎలాంటి పోరాటాలు నిర్వహించాలనే ఉద్దేశంతో మహాసభ జరుగుతుందన్నారు. విశాఖలో జరిగే మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలు, ఉద్యమాలు ఎలా చేయాలో రూపకల్పన చేస్తారని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల మీద రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. కనుక జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం



చేయడానికి అందరూ తమ శక్తిని మించి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి లక్ష్మీదేవి, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బైరవ ప్రసాద్ ,మాజీ జిల్లా కార్యదర్శి ఏ రామ్మోహన్ ,మాజి అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ ఎన్ సుబ్బమ్మ, పవన్, రవి ,వెంకటపతి, నాగేంద్ర, రమణ, వరలక్ష్మి, దీప, వినిలా ,విజయ కుమార్ గోపి ,శల్మోన్ ,శేఖర్ ,దాసు, వినయ్ ,విజయ్ , సిఐటియు నగర అధ్యక్షులుచంద్రారెడ్డి, ఆనందు ఉదయ్ , జిల్లాలో ఉన్న అన్ని రకాల కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ పౌర్ణమి సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శ్రావణ శనివారం, శ్రావణ పౌర్ణమి వెంకటేశ్వర స్వామి వారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా శనివారం స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి వారి (అన్నా చెల్లెలు) దేవ స్థానం లో ముందుగా ఆలయ మూలవిరాట్టు లకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు నిర్వహించా రు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించి, మహిళలచే సామూ హిక కుంకుమార్చనలు నిర్వహించారు. పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నాపై దాడి జరిగితే కారకులు నారా లోకేష్, బీటెక్‌రవి లే

### నాకు రక్షణ కల్పించండి
### డిఐజి కోయ ప్రవీణ్ కు విజ్ఞప్తి
### వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తారీకు జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో నాపై దాడి జరుగుతుందని కొంతమంది టిడిపి నాయకులు నాకు వర్తమానం పంపారన్నారు. నాకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని పత్రికల ద్వారా డిఐజి కోయ ప్రవీణ్ కు విజ్ఞప్తి చేస్తున్నానని ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో నాపై దాడి చేసేందుకు టిడిపి నాయకులు సిద్ధంగా ఉన్నారని నాకు రక్షణ కల్పించాలన్నారు. నేను నిరాయుదుని నాపై దాడి జరిగితే కారకులు రాష్ట్ర ప్రభుత్వం,నారా లోకేష్, బీటెక్ రవిలే అన్నారు. పోలీసులు నన్ను కాపాడే లేకపోతేవారిపై సుమోటోగా కేసు నమోదు చేసి సిబిఐ ద్వారా ఎంక్వయిరీ చేయాలన్నారు. ఇక్కడున్న పోలీసులపై నాకు నమ్మకం లేదన్నారు. పులివెందులలో పోలీసులు పచ్చ కండువాలు కప్పుకొని తిరుగుతున్నారన్నారు. దాడి జరిగితే మీరు ఇరువురుపై కేసు నమోదు చేయాలన్నారు.

# కారు, ఆటో ఢీ : ఒకరు మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు
### కేసు నమోదు చేసి, ప్రమాద కారణాలపై ఆరా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన వేంపల్లె మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నందిపల్లి వద్ద టి.వెలమ వారిపల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య, కుటుంబ సభ్యులు ఆటోలో గండి క్షేత్రానికి వెళ్తుండగా.. పులివెందుల నుంచి వస్తున్న కారు, నందిపల్లి వద్ద ఆటోను వెనుక భాగంలో ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న పుల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవింగ్ చేస్తున్న వల్లి, పిల్లలు సాయన్, మొహిరున్, వలిమాకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. స్థానికులు 100 అంబులెన్స్ ద్వారా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు.

## ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్‌లపై శిక్షణ



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఈ నెల 12న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులకు బ్యాలెట్ బాక్స్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని జెడ్పి సీఈవో, రిటర్నింగ్ అధికారి ఓబులమ్మ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రిసైడింగ్ అధికారులకు,ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్ ల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,డివిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ వి.విజయలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమానికి చేయూతనివ్వాలి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కేద్రి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పరిష్కరించుకొని కడప తారకరామ నగర్ లో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళల కేక్ కట్ చేసి స్థానికులు పంచిపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక వర్గాల వారి సర్వే చేపట్టి ఎస్టీ వర్గీకరణ చేపట్టి యానాది ఎరుకుల కులాలకు మేలు చేసేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, సింధు ,కిరణ్ శివ,కిట్టు, శీను, మల్లికార్జున, రెడ్డయ్య, వీరేష్ ,వెంకటేష్, జయమ్మ, నాగలక్ష్మి, మల్లీశ్వరి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హోమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో శనివారం శ్రావణపౌర్ణిమ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి తెల్లవారుజామున నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, అలాగే ఉదయం 6 గంటలకు గోపూజతో ప్రారంభమై చండీ మహా హోమం ఘనంగా సహాయ కమిషనర్, ఆలయ ఏవోజే వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాములచే ఘనంగా నిర్వహించారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ కడప పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ పై తనిఖీ లు నిర్వహించారు. హాస్పిటల్ లో ఫైర్ సేఫ్టీ,బయో మెడికల్ వెస్ట్, పొల్యూషన్, ధరల పట్టికల ప్రదర్శన,నీటి వసతి, పరిశుభ్రత, రికార్డులు, అర్హత కలిగిన సిబ్బంది ఉన్నారా లేదా అని పరిశీలించడం జరిగినది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆస్పత్రి నిర్వహించాలని తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో డిప్యూటీ హెచ్.ఈ.ఓ కుమారి పాల్గొన్నారు.

# ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### నూతన జిల్లా అధ్యక్షుడు శివశంకర్



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.శివశంకర్ అన్నారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో అఖిల భారతీయ కోలీ సమాజ్ ముదిరాజ్ రాష్ట్ర యువ జన అధ్యక్షులు దుడం రెడ్డి బాబు కడప జిల్లా అధ్యక్షులుగా శివశంకర్ ను నియమిస్తూ నియామ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ తనను కడప జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నియమించిన దుడం రెడ్డి బాబు కు, జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రెడ్డిబాబు ఆధ్వర్యంలో కడప జిల్లాలో ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. వారి సమస్యలను గుర్తించి అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడతానని అన్నారు. ఈయనతో పాటు ఆంధ్రప్రదేశ్ కోలీ ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా మణికుమార్, ప్రధాన కార్యదర్శిగా సునీల్, కార్యదర్శిగా వెంగయ్య, నరసింహులు, ట్రెజరర్‌గా శీను,గంగాధర్, ఉపాధ్యక్షులుగా యోగానంద్, కార్యవర్గ సభ్యులుగా రవికిరణ్‌లను నియమించారు. వారందరికీ దుడంరెడ్డిబాబు నియామక పత్రాలను అందజేశారు.

# టిడిపి రోడ్ షో కార్యక్రమం

### భారీగాతరలివచ్చిన నాయకులు కార్యకర్తలు
### మారెడ్డి లతారెడ్డి గెలిపించుకుంటాం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా శనివారం పులివెందుల మండలం నల్లపురెడ్డి గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ,బిజెపి ఎంపీ సీఎం రమేష్ , మంత్రి సబితా, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఆర్ శ్రీనివాసులురెడ్డి, బీటెక్ రవి, జడ్పిటిసి అభ్యర్థి లతారెడ్డి ఎన్నికల ర్యాలీ ప్రచారంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ జరగబోయే జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో మా రెడ్డి లతారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటుని వేసి గెలిపించాలన్నారు. నియోజవర్గంలోని సమస్యలు పరిష్కారం కావాలంటే లతా రెడ్డి తోనే సాధ్యమవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ మీకు అండదండలు ఉంటాయన్నారు. ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పనిచేసి మీ ప్రాంతానికి ఏం చేశారన్నారు. కనీసం ఎర్రబల్లె చెరువుకు నీళ్లు కూడా తెప్పి లేకపోయారన్నారు. కానీ ఈనాడు బీటెక్ రవి ఎర్రబల్లి చెరువుకు ప్రత్యేక పైపులైను వేయించి నీటిని తెప్పించారన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసింది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలను గత 40 ఏళ్లుగా వైఎస్ కుటుంబ మోసం చేస్తూనే ఉందన్నారు. మంచి అవకాశం వచ్చింది ఒక్కసారి మా రెడ్డిలతా రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ చదిపిరాళ్ల భూపేష్ ,సుబ్బరామిరెడ్డి మా రెడ్డిరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కడప - పులివెందుల ప్రధాన రహదారిలో వర్షం నీరు నిలబడకుండా చర్యల చేపట్టాలి

### పెండ్లి మర్రి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా



**పెండ్లి మర్రి, మేజర్‌న్యూస్ :** చినుకు పడితే చాలు ప్రధాన రోడ్డంతా జలమయం అవుతుంది. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ రోడ్డు పరిస్థితి ఎన్నడు మారుతుందో అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. వైఎస్ఆర్ కడప జిల్లా,,, పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు గ్రామం వద్ద కడప - పులివెందుల ప్రధాన రోడ్డు అసలే గుంతల మయం .. చినుకు పడితే చాలు రోడ్డు అంతా జలమయం అవుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు . గత రాత్రి కురిసిన వర్షం కారణంగా రోడ్డంతా జలమయం అయిందని పెండ్లిమర్రి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా అన్నారు. ప్రధాన రోడ్డుపై ప్రయాణికులు వెళ్లేందుకు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని జరగరాని నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. పక్కనే విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. అవి కూడా కొంత వేరుకు వంకరగా ఉన్న పరిస్థితి ఏర్పడిందని బలమైన గాలి వచ్చిందంటే చాలు అది కూడా పడిపోయే ప్రమాద దశలో ఉందని సంబంధిత అధికారులు జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రధాన రోడ్ల పైన వర్షం నీరు నిలవకుండా స్థానిక మండల ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది. కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ పుల్లయ్య స్థానికులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతిబింబం రక్షాబంధన్

### ఎంపీ అవినాష్ రెడ్డికి రక్షాబంధన్ తెలిపిన మహిళలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నివాసంలో శనివారం రాఖీ పండుగను పురస్కరించుకొని ఎంపీ అవినాష్ రెడ్డికి కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఇతర మహిళలు కలిసి ఎంపీ అవినాష్ రెడ్డికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డితో మహిళలు మాట్లాడుతూ రక్షా బంధన్ అనేది ప్రేమను ప్రతి బింబించే పండుగ. ఈ పండుగ రోజున సోదరి తన ప్రియమైన సోదరుడి చేతికి రాఖీ కడుతుంది. ఈసారి ఆగస్టు 9న రక్షా బంధన్ జరుపు కొంటున్నారు. ఈ పవిత్రమైన రోజున మీ సోదరుడు, సోదరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఉంటారని కలిసి పుట్టిన వారు మాత్రమే అన్నా చెల్లెల్లు కాదు.. ఆప్యాయంగా అన్నా, చెల్లి అని పిలుచుకునే ప్రతి ఒక్కరూ అన్నా చెల్లెల్లే.. నా సోదర సోదరీమణులందరిని సుఖదుఃఖాలను పంచు కోవ డానికి ఒక సోదరి ఉండాలి.. నీకు ఎన్ని కష్టాలు ఎదురైనా నేను నీకు అండ గా ఉంటాను అని ధైర్యం చెప్పడానికి ఒక సోదరుడు ఉండాలని అన్నారు. అలాంటి సోదరుడైన ఎంపీ అవినాష్ రెడ్డి మేము తోడబుట్టక పోయినా ఆయనకు సొంత చెల్లెల మేనని రాఖీ కడుతూ రక్షాబంధన్ శుభాకాంక్షలు.

## పాతూరు (పీరుసాబ్ పల్లె) ఏకశిలా పట్టాభిరామ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం

### - పెద్ద ఎత్తున భక్తులు హాజరు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం మూడిండ్లపల్లె పంచాయతీ లోని పాతురు ( పీరుసాబ్ పల్లె) గ్రామంలో ఏకశిలా పట్టాభిరామ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిం చారు. శనివారం సీతారా మలక్షణ ఆంజనేయ స్వాములకు వేదమం త్రాలతో శ్రావణ స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నము వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంకాలం సీతారాముల ఉత్సవ విగ్రహలు పురవీధుల్లో తిరిగారు. కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి

# స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామికి పౌర్ణమి సందర్భముగా పూజ కార్యక్రమాలు

### ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనర సింహస్వామికి శ్రావణ మాసం మూడవ శనివారంపౌర్ణమి సందర్భంగా స్వామి, అమ్మ వారికి ప్రత్యేక పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా స్వయంభు నరసింహ స్వామికి అమ్మవార్లకు పంచలోహ తొడుగులతో అదేవిధంగా స్వామి వారి అలంకరణ కొరకు ప్రత్యేకముగా పూల మాలలను తయారు చేయించి న పూలతో స్వామి, అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు . స్వామి వారి అభిషేక కార్యక్రమములో వాడిన పవిత్ర నా ఈ జలాలను భక్తులపై చలి సంప్రోక్షణ నిర్వహించారు. స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన శ్రావణమాసం శనివారం పౌర్ణమి సందర్భంగా భక్తులు స్వామివారి ని దర్శించు కొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ స్వామి వారి సన్నిధిలో దీర్ఘకాలిక సమస్యలు ఉన్న అనుకున్న పనులు నెరవేరకున్న స్వామి సన్నిధిలో ధ్యానం చేసిన యెడల సకాలం లో వారు కోరుకున్న విధంగా నెరవేరటం జరుగుతోందని పలువురు భక్తులు తెలిపారు. ఆ సమస్యలు తీరిన వెంటనే స్వామివారిని దర్శించుకుని స్వామి కి అనుకున్న మొక్కులని చెలిస్తూ ఉన్నాము అన్ని పలువురు భక్తులు తెలిపారు. నరసింహస్వామి అభిషేక కార్యక్రమాన్ని అదేవిధంగా స్వామి వారి దర్శనం కోసం, దేశ విదేశాల నుంచి భక్తులు వీడియో కాలింగ్ ద్వారా పూ జా కార్యక్రమాలను చూసి స్వా మి వారిని దర్శించుకు న్నారు. శ్రావణ మాసంపూజలో భాగం గా పౌర్ణమి సంద ర్భం గా స్వామి వారి అలం కరణ చూడటానికి చాలా మనసుకు ఎంతో సంతోషంగా ఉన్నదని భక్తులు తెలియ జేశారు, శ్రావణమాసంలో లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడం వలన ఋణ విముక్తి కలుగుతుందని వేదపండితులు తెలియజేశారు, తదుపరి వచ్చిన భక్తులు తీర్థప్రసాదాలు అందించి, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,వల్లేర వారి పల్లె గ్రామానికి చెందిన అర్ల పెద్ద వెంకటయ్య ధర్మపత్ని లక్షుమ్మ ఆలయం వద్ద అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.


# లతా రెడ్డిని ఆదరించండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తారీకు నిర్వహించబోవు జడ్పిటిసి ఎన్నికలలో జడ్పిటిసి అభ్యర్థి మా రెడ్డి లతా రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారంపులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా ఆర్ తుమ్మలపల్లి లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి , లింగాల మండల అధ్యక్షులు వై విశ్వనాథ రెడ్డిలు ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా మా రెడ్డి లతా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ, అర్హత కలిగి ఎవరికైనా పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పథకాలు అందే విధంగా తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇస్తూ, జడ్పిటిసి ఎన్నికలలో నాకు ఒక అవకాశం ఇచ్చి చూడండి గ్రామాల అభివృద్ధికి సంక్షేమానికి అనునిత్యం అందుబాటులో ఉండి కృషి చేస్తానని వారికి తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పెన్నానది పరివాహక గ్రామాలైన ఇల్లూరు హనుమనుగుత్తి గ్రామ పంచా యతీ ప్రజలు చాలా అప్రమ త్తంగా ఉండాలని ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు హెచ్చరి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాజలాలు వస్తుం డుటంతో గండికోట ప్రాజెక్టులో 16 టీఎంసీలకు నీరు చేరుకున్నాయని తెలియజేశారు. దీంతో గండికోట నుంచి మైలవరం జలాశ యానికి నీటిని విడుదల చేశారన్నారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 15 టీఎంసీలు , మైలవరం ప్రాజెక్టులో 4.5 టిఎంసిలు నీరు నిలువ ఉన్నట్లు తెలిపారు. పెన్నానదికి శని వారం ఉదయం పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారన్నారు. కావున పెన్నానది పరివాహక ప్రాంతాలైన ఇల్లూరు, హనుమను గుత్తి గ్రామ ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. నదీ పరివాహక చుట్టూ ఎవరు వెళ్లకూడదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# దళితులపై దాడులను సహించే ప్రసక్తే లేదు

### దాడులను ప్రభుత్వం అరికట్టాలి.
### దళిత, గిరిజన జేఏసీ నాయకులు డిమాండ్.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనంలో దళిత గిరిజన జేఏసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి అన్నారు. తిరుపతిలో జరిగిన దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దళితులపై దాడులు,అరాచకాలు మహిళలపై మరియు చిన్న పిల్లలపై అత్యాచారాలు అధికమయ్యాయి. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, ముందు ముందు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మరియు బద్వేల్ దళిత గిరిజన జెఏసి డివిజన్ చైర్మన్. ముత్యాల ప్రసాద్ రావు. టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు. బండి ఓబులేసు, గుడిమే బాలస్వామి బద్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడిమే సోమయ్య దళిత గిరిజన జేఏసీ బద్వేల్ డివిజన్ కార్యదర్శి. బాబు ఎస్సీ సెల్ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి. మూర తోటి ఆలివేర్. దళిత గిరిజన జేఏసీ బ్రహ్మంగారి మఠం అధ్యక్షులు. జక్కుల గురయ్యా, మండల దళిత గిరిజన జేఏసీ ఉపాధ్యక్షులు. ముత్యాల చెనరాయుడు దళిత గిరిజన జేఏసీ డివిజన్ కన్వీనర్ పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పండుగ దినోత్సవం వేడుకలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఘనంగా రాఖీ దినోత్సవం వేడుకలు శనివారం జరుపుకున్నారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా రాఖీ పండగను ఎంతో వైభవంగా జరుపుకుంటారు. రాఖీ పండగ రోజు అక్కా,చెల్లెల్లు అన్నాదమ్ముల్లకు రాఖీ కట్టి, నుదుటిపై తిలకం దిద్ది హారతి ఇస్తారు. అంతే కాకుండా సోదరుడి జీవితంలో ఆనందం, శ్రేయస్సు, దీర్ఘాయుష్షువును కోరుకుంటారు. ప్రతిగా.. సోదరుడు సోదరిని రక్షించడానికి ప్రతిజ్ఞ చేసి బహుమతి ఇస్తాడు.ఇదిలా ఉంటే.. ఈ ఏడాది పవిత్రమైన రాఖీ పండగను ఆగస్టు 09న జరుపుకోనున్నాము. పవిత్ర సమయంలో లేదా భద్రా రహిత కాలంలో ఈ పండుగను జరుపుకోవడం మంచిదని గ్రంథాలలో వివరించారు. ఈ సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి తేదీ ఆగస్టు 08న మధ్యాహ్నం 2:12 గంటలకు ప్రారంభమై ఆగస్టు 09న మధ్యాహ్నం 01:24 గంటలకు ముగుస్తుంది. ఉదయ తిథి ఆధారంగా.. రాఖీ పండగ ఆగస్టు 09న జరుపుకోనున్నాము.హిందూ క్యాలెండర్ ప్రకారం.. ఈ సంవత్సరం రాఖీ పండగపై భద్ర కాల ప్రభావంతో ఉండదు. కాబట్టి ఏ సమయంలోనైనా రాఖీని సోదరులు కట్టించుకోవచ్చు. ఆగస్టు 09న రాఖీ కట్టడానికి ఉత్తమమైన శుభ సమయం ఉదయం 05:35 నుంచి మధ్యాహ్నం 01:24 వరకు.భద్రుడి నీడ:హిందూ మతంలో ఏదైనా శుభ కార్యం చేసే ముందు అయినా శుభ ముహూర్తం ఖచ్చితంగా చూస్తారు. దీంతో పాటు అశుభ సమయంలో మంగళకరమైన పనులు చేయడం కూడా నిషేధించారు. గ్రంథాలలో, భద్రకాలాన్ని అశుభంగా భావిస్తారు. భద్రలో ఎటువంటి శుభ కార్యం చేయరు. భద్రారహిత కాలంలో మాత్రమే రాఖీ పండగను సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టడం శుభప్రదం. ఈ సంవత్సరం రాఖీ పండగ నాడు భద్రుడి నీడ ఉండదు. పంచాంగం ప్రకారం.. భద్రకాలం ఆగస్టు 08న మధ్యాహ్నం 02:12 గంటలకు ప్రారంభమై ఆగస్టు 09న తెల్లవారు జామున 01:52 గంటలకు ముగుస్తుంది. ఈ విధంగా రాఖీ పండగ రోజు భద్రుడి నీడ ఉండదు.ముహూర్త చింతామణి శాస్త్రం ప్రకారం.. కూడా భద్ర కాలం ప్రారంభ మైనప్పుడు, ఎటువంటి శుభకార్యాలు చేయ కూడదు. ప్రయాణం కూడా చేయ కూడదు. దీంతో పాటు.. భద్ర కాలంలో రాఖీ కట్టడం కూడా శుభప్రదంగా పరిగ ణించరు. కొన్ని నమ్మకాల ప్రకారం, భద్రుడి నివాసం చంద్రుని రాశి ద్వారా నిర్ణయించబడుతుంది. లెక్కల ప్రకారం.. చంద్రుడు కర్కాటకం, సింహ, కుంభం లేదా మీన రాశిలో ఉన్నప్పుడు, భద్రుడు భూమిపై నివసిస్తాడు. అంతే కాకుండా మానవులకు హాని చేస్తాడు. మరోవైపు.. చంద్రుడు మేషం, వృషభం, మిథునం, వృశ్చికరాశిలో ఉన్నప్పుడు, భద్రుడు స్వర్గంలో నివసిస్తాడు. అంతే కాకుండా దేవతల పనిలో అడ్డంకులను సృష్టిస్తాడు. చంద్రుడు కన్య, తుల, ధనస్సు లేదా మకరరాశిలో ఉన్నప్పుడు, భద్రుడు పాతాళలోకంలో నివసిస్తాడని నమ్ముతారు. ఇలాంటి సమయంలో భద్రుడు నివసించే ప్రపంచంలో ప్రభావవంతంగా ఉంటాడు.



# బీటెక్ రవికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సోదరి మారెడ్డి పద్మలలిత



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, పులివెందుల టీడీపీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కి మారెడ్డి భరత్ రెడ్డికి సోదరి మారెడ్డి పద్మలలిత మంగళ హారతులు ఇచ్చి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.సోదరుడు, సోదరి మధ్య ఉన్న బంధం గురించి చెప్పే పండుగ రాఖీ. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల చేతులకు రాఖీ కట్టి, ఎల్లప్పుడూ ఒకరికొకరు అండగా ఉంటామని చెప్పకనే చెప్తారు. కొంతమంది సోదరులు, సోదరీమణులు ఏదో ఒక కారణం చేత ఒకరికొకరు దూరంగా ఉండవచ్చు. దీని కారణంగా వారు మొబైల్ ఫోన్ల ద్వారా కనెక్ట్ అయి ఉంటారు. రక్షా బంధన్ అనేది సోదరులు మరియు సోదరీమణుల మధ్య విడదీయరాని ప్రేమకు చిహ్నం ఈ రాఖీ పండుగ పర్వదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పాలకమండలి కొరకు దరఖాస్తుల స్వీకరణ

## పొలతల ఈ.వో. కృష్ణ నాయక్ వెల్లడి

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతల పాలకమండలి సభ్యుల నియామకం కొరకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ ఎండోమెంట్ వారు(విజయవాడ)) నోటిఫికేషన్ విడుదల చేయడమైనది.. ఈ నోటిఫికేషన్ తేదీ 07/08/2025 నుండి 20 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవలసినదిగా దేవస్థానం ఈవో కృష్ణ నాయక్ వెల్లడించారు... దరఖాస్తు చేయగోరు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయము కడప వారికి పంపవలసినదిగా పేర్కొన్నారు..

# ఏకశిలా పట్టాభిరామ విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పాతురు ( పీరుసాబ్ పల్లె) గ్రామంలో ఏకశిలా పట్టాభిరామ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మైదుకూరు నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య, తోట సురేష్, రామచంద్రుడు, మద్దూరు కృష్ణయ్య పాల్గొన్నారు.

# రామదూత హనుమంతునికి ప్రత్యేక పూజలు

## ప్రత్యేక అలంకారంలో ఆంజనేయస్వామి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో రామదూత హనుమంతునికి శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయా స్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం ప్రత్యేక అలంకా రంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మూడవ శ్రావణ మాస శనివారం ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగు తుందని, కొన్ని సంవత్సరాల నుండి కొలువై ఉన్న ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం ఎంతో నమ్మకముతో విశేష పూజలు నైవేద్యాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులో పిహెచ్.డి పట్టా పొందిన తొలి పరిశోధకుడు 'చిలుకూరి

## ఆచార్య జి.పార్వతి వెల్లడి

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం తెలుగులో పిహెచ్.డి పట్టా పొందిన తొలి పరిశోధకుడు డా? చిలుకూరి నారాయణరావ్, ఆయన మద్రాసు విశ్వవిద్యాలయం ద్వారా ఆ పట్టాను సాధించారని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం శనివారం ప్రసిద్ధ భాషావేత్త డా? చిలుకూరి నారాయణరావు 137వ జయంతి ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముందుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు, సిబ్బంది కలసి చిలుకూరి నారాయణరావు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఆ తర్వాత సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ,, నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో 'దత్తమండలాలు'గా ఉన్న ప్రాంతానికి 'రాయలసీమ' అనే నామకరణం చేసిన మేధావి చిలుకూరి నారాయణరావన్నారు. ఆయన లక్షా యాభ్కైవేల తెలుగు సామెతలను సేకరించడం విశేషమన్నారు. ఆయనకు తెలుగుతోపాటు మరాఠీ, జపనీస్, ఉర్దూ లాంటి పలు భాషల్లో ప్రావీణ్యం ఉందన్నారు. సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ నారాయణరావు దాదాపు 240 పుస్తకాలను రచించారని, కానీ దురదృష్టవశాత్తు చాలా పుస్తకాలు అముద్రితాలుగానే మిగిలిపోయాయన్నారు. ఆయన గొప్ప నాటకకర్త అని, అంబ, అశ్వత్థామ, పెళ్ళి మొదల్కైన నాటకాలు రచించారన్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వారు 'కళాప్రపూర్ణ' బిరుదుతో, కాశీ సంస్కృత విద్యాపీఠంవారు 'మహామహోపాధ్యాయ' బిరుదుతో సత్కరించారన్నారు. మరో సహాయ పరిశోధకులు డా? చింతకుంట శివారెడ్డి



మాట్లాడుతూ ఖురాన్‌ను తెలుగులోకి అనువదించిన తొలివ్యక్తి చిలుకూరివారని అన్నారు. ఆయన జపాన్ – తెలుగు పదకోశం, తెలుగు – జపాన్ పదకోశం, మరాఠీ – తెలుగు పదకోశం, ఆంధ్రాంగ్ల నిఘంటువు, నన్నయ భారత నిఘంటువు వంటి అనేక భాషా గ్రంథాలను రచించారన్నారు. గడియారం వెంకటశేషశాస్త్రి రచించిన శివాజీ చరిత్రకు 'శివ భారతం' అనే పేరు పెట్టింది చిలుకూరి వారేనని అన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు మాట్లాడుతూ చిలుకూరి వారు నిరంతర అధ్యయన శీలి అని, చిన్ననాటి నుండే ఏక సంథా గ్రహిగా ఉండేవారని, గిడుగు రామ్మూర్తి పంతులు శిష్యుడని అన్నారు. మరో గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు మాట్లాడుతూ చిలుకూరి నారాయణరావు మహోన్నత వ్యక్తిత్వాన్ని కొనియాడారు. దుర్భాక రాజశేఖర శతావధాని కి స్వర్ణ కిరీట సత్కారాన్ని, గడియారం వెంకట శేష శాస్త్రికి గండ పెండేర సత్కారాన్ని జరిపించడంలో చిలుకూరి వారే ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్, సుమతి, హరికృష్ణ, అరుణకుమారి పాల్గొన్నారు.

# రాయలసీమ కార్స్ బాలబాట ప్రతినిధుల సమావేశం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులో రీజినల్ కోఆర్డినేటర్ ఓసూరి రాజు అధ్యక్షన కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయల సీమ స్థాయి బాలబాట ప్రతినిధుల సమావేశం శనివారం కలసపాడు లో ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ రాయలసీమ డిప్యూటీ లు డైరెక్టర్ అమర్నాథ్ పుష్ప మాట్లాడుతూ గతంలో చేపట్టిన కార్యక్రమాల తో పాటు రాయలసీమ స్థాయి లో బాల బాట కార్యక్ర మాలను విస్తృతం చేసేందుకు బాలబాట ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేద దళిత బడుగు బలహీనర్గాలను అభివృద్ధి వైపు అడుగులు వేసే విధంగా చైతన్య వంతులుగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు చదువు నేర్చుకొని సంతకాలు చేసేవారుగా ప్రభుత్వ పథకాల పైన అవగాహన కలిగి ఉండే విధంగా పేదవారిని చైతన్యవంతులు చేయడమే బాలబాట ఉద్దేశమని ప్రధానంగా విద్య తోనే సామాజిక చైతన్యం తెచ్చేందుకు ప్రతి ఒక్కరు సంతకాలు చేయడం నేర్చుకోవాలి అదేవిధంగా ప్రభుత్వ పథకాల పైన అవగాహనతో మన అవసరాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా బలబాట డివిజన్ కో ఆర్డినేటర్ ఓసూరి రాజు, ఏరియా కోఆర్డినేటర్లకు మాట్లాడుతూ పలు గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు ఆ గ్రామాలలో విద్యార్థులలో కస్తూర్బా హై స్కూల్ లకు వారిని గురుకుల పాఠశాలకు అప్లై చేసే విధంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ జాన్సన్ గిద్దలూరు ఓబులేసు వేరే కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం ఏర్పాటు



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** శ్రీగండి వీరాంజనేయ స్వామి శ్రావణమాస మహెూత్సవాలకు విచ్చేయు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మూడో శ్రావణ మాస శనివారం సందర్భంగా మండలంలోని నాగులగుట్టపల్లి శివారులోని ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు దాత గండికోట రామసుబ్బారెడ్డి భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే భక్తుల కోసం దశరథ మహారాజు స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పద్మావతి, వెంకట్రామిరెడ్డి, విజయకుమారి, ఆలయ ధర్మకర్త సోము రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య, కువైట్ సిద్దయ్య, సోము పెద్ద సిద్దయ్య, సోము సిద్దయ్య, సోము బుజ్జి బాబు, మేడిశెట్టి రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునఃనిర్మాణంలో భాగస్వామ్యం

## కాంట్రిబ్యూషన్ కిందరూ3 లక్షలు విరాళం



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** త్రేతాయుగంనాటి చరిత్ర కలిగినవెల్లాల పుణ్యక్షేత్రంలో శిథిలావస్థకు చేరుకుంటున్న ఆలయాలపునః నిర్మాణంలో దాతలు భాగస్వామ్యం కావాలని దేవస్థానముల ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం వెల్లాలలోని కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో దేవగుడిగ్రామానికి చెందిన శెట్టిపల్లెసంజీవరెడ్డిరూ1,00,000 (లక్ష రూపాయలు) రాజుపాళెంగ్రామానికి చెందిన నంద్యాల ప్రతాపరెడ్డి( ఎల్ఐసి)రూ50116 వేలు కడప టౌన్ న్ కీ.శే గంజి బాలకృష్ణయ్య వారి కుటుంబ సభ్యులు రూ50116 ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆలయ ఈవోకె.వి. రమణకు అందజేశారు వీరితోపాటు మరిపల్లె గ్రామం ఆళ్లగడ్డ కు చెందినపంజగలతిరుపేలురూ50,116 వేలు బొల్లవరం ప్రొద్దుటూరు కు చెందిన కీ.శే మంగర సంజీవరాజు కుటుంబ సభ్యులు రూ50,116 వేలు అందించినట్లు ఆలయ ఈవో తెలిపారు రాష్ట్ర దేవాదాయ శాఖ శిథిలావస్థకు చేరుకుంటున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః నిర్మాణానికి సిజియఫ్ నిధుల కింద3.20 కోట్లు మంజూరు చేశారు ఆ నిధులతో పాటు సిజిఎఫ్ మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద రూ80 లక్షలు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వడంతో ఇందులో దాతలను భాగస్వామ్యం చేయాలనిదేవస్థానం కమిటీ నిర్ణయించింది దాతలు ముందుకు వచ్చి ఇచ్చిన విరాళాలతోపాటు ఆలయ నిధులు కలిపి సిజిఎఫ్ మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ కింద రూ80 లక్షలు చెల్లించాలని నిర్ణయించారు ఆ మేరకు దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నారు శిధిలావస్థకు చేరుకుంటున్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః నిర్మాణం దేవాదాయ శాఖ సిజిఎఫ్ ఆలయ కాంట్రిబ్యూషన్ నిధులు కలిపి రూ4 కోట్లతో పునః నిర్మాణం పనులు జరుగుతాయి దేవస్థానానికి సంబంధించిన క్యూఆర్ స్కానర్ ద్వారా దాతలు ఆలయ పునః నిర్మాణానికి విరాళాలు అందజేయవచ్చునని తెలిపారు వారిచ్చిన విరాళాలను దేవస్థానం అచ్చు రసీదువారి ఫోన్ వాట్సాప్ కు పంపడం జరుగుతుందన్నారు రూ20 వేలు పైబడి విరాళం ఇచ్చిన దాతల పేర్లను ఆలయ పునః నిర్మాణం శిలాఫలకంలో లిఖించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు ఆలయ పునః నిర్మాణంలో భాగస్వామమై శ్రీ చెన్నకేశవసంజీవరాజయస్వామి కృపకు పాత్రులు కావాలన్నారు స్వామి వార్ల ప్రత్యేక పూజలలో దాతలు పాల్గొన్నారు స్వామి వార్ల శేష వస్త్రంతో దాతలను సత్కరించారు.

# 11న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో కడప డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఆగస్టు 11 న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (గ్రీవెన్సు) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అయితే అర్జీదారులు జిల్లా కేంద్రానికి రాకుండానే వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితికి సంబంధించి సమాచారాన్ని తెలుసు కోవాలనుకున్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించ గలరని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

# వెల్లాలకు తరలివచ్చిన భక్తులు

## ఘనంగాశ్రావణ మాస పూజలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** అతి పురాతన శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిని దర్శించేందుకు వచ్చిన భక్తులతో మూడవ శ్రావణ శనివారం వెల్లాల పుణ్యక్షేత్రం భక్తులతో జనసంద్రమైంది ఉదయం నుండే శ్రీ సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చకులు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కె.వి రమణ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం ఆలయ మాడవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది భక్తుల భజన సంకీర్తనలు గోవింద నామస్మరణలతో ఉత్సవం సాగింది స్వామివారికి నిర్వహించిన శ్రావణమాస విశేష పూజలలో భక్తులు తరించారు

# బ్రహ్మసాగర్ నుండి ఎడమ కాలువకు నీరు విడుదల



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** రైతులు వ్యవసాయం చేసుకునేందుకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు అని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి ఆయన నీళ్లు విడుదల చేయాలని అధికారులు ఆదేశించారు .శనివారం ఎస్ సి వెంకటరామయ్య, డి ఇ మురళి మోహన్, ఏ ఈ నాగేశ్వరరావు, ఎంపిపి వీరనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార సంఘం చైర్మన్గా ఎంపికైన యల్లటూరు సాంబశివారెడ్డి ,ఎస్ ఆర్ శ్రీనువాసుల రెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ, పూజ శివ యాదవ్, మేకల సుధాకర్, తెలుగుదేశం మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్, కె .ఖాదర్ ,గంగరాజు, ఓబుల్ రెడ్డి , జోగయ్య నీటిని విడుదల చేశారు.

# గండి ఆలయంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

## - మూడో శనివారం సందర్భంగా భక్తులకు వివిధ సేవలు




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే గండి శ్రీవీరాంజనేయ స్వామి శ్రావణమాస మహెూత్సవాలకు విచ్చేయు భక్తులకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ సేవలు అందించారు. మూడో శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో సౌకర్యం, భద్రతకు ఎన్ఎస్ఎస్ విభాగం 11, 15 వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. భక్తుల ప్రవేశం, నిష్క్రమణ మార్గాల క్రమబద్ధీకరణ చేయడం, వృధ్ధులు, మహిళలు, చిన్నపిల్లలకు ప్రత్యేక సహాయ అందించారు. క్యూలైన్లలో శ్రద్ధగా మార్గనిర్దేశం వంటివి నిర్వర్తిం చారు. భక్తులకు తాగునీరు, వైద్య సాయం తదితర ప్రాథమిక సదుపాయాల సమాచారం అందించడం, ప్రత్యేక అవసరాల భక్తులకు సహాయం తదితర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరి సేవల పట్ల ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, గండి పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇఓ వెంకటసుబ్బయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు సుబ్బరాయుడు, గోవర్ధన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

## బద్వేల్ ప్రైవేట్ ఆసుపత్రులపై విస్తృత ఆకస్మికతనిఖీలు - ప్రభుత్వ ఆదేశాను సారం ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు పాటించాలి - ఆర్ బి యస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. రమేష్




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి అని డాక్టర్ ఎస్. రమేష్ ఆర్ బి యస్ కె ప్రోగ్రాం అధికారి కడప జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. శనివారంబద్వేల్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులపై విస్తృత ఆకస్మికతనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ వైద్యశాల నిర్వహణతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాను సారం ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించి వైద్యం కొరకు వచ్చే బాధ్యతలకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ ఎస్. రమేష్ ఆర్ బి యస్ కె ప్రోగ్రాం అధికారి జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధి లోని ప్రైవేట్ ఆసుపత్రి లనుజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు డా. ఎస్. రమేష్ గారు పోగ్రామ్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, కడప వారు, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంగ య్య , సూపర్‌వైజర్ మహబూబ్ బాషా కలిసి బద్వేల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో, ప్రభుత్వ నిబంధనలు మరియు చెక్‌లిస్ట్‌లో పేర్కొన్న ప్రమాణాల అమలు పరిస్థితిని పరిశీలించారు. అన్ని విభాగాలు, రికార్డులు, వైద్య సౌకర్యాలు, సేవల నాణ్యత మరియు రోగులకు అందిస్తున్న వైద్య విధానాలు విపులంగా పరిశీలించబడ్డాయి. ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆసుపత్రికి చికిత్స కొరకు వచ్చు ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి. అదేవిధంగా ఆస్పత్రి లో పరి శుభ్రత ను పాటించాలని అన్నారు. ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు నిబంధనల ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటాముఅని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
10 - 08- 2025 ఆదివారం

# పులివెందుల ఉప ఎన్నికల ప్రచారంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసిన ఎర్రగుంట్ల వైఎస్ఆర్సిపి నేతలు

### వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న ఎర్రగుంట్ల ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పులివెందుల ఉప ఎన్నికల ప్రచారంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి లను ఎర్రగుంట్ల మండలం ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి , కోడూరు వైఎస్ఆర్సిపి నాయకులు అంకిరెడ్డిలతో పాటు మరికొందరు కలిశారు. శనివారం నల్లపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నల్లగోండువారి పల్లె గ్రామంలో ప్రచారంలో ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ల ను కలసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు అంకిరెడ్డిలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్సిపి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. పులివెందుల వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి హేమంత్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల ప్రచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పులివెందుల వైఎస్ఆర్సిపి కి కంచుకోట అన్నారు.పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక కార్యక్రమం లో బాగంగా ఈరోజు నల్లగొండువారి పల్లిలో ప్రచార కార్యక్రమం లో శ్రీ. వై.ఎస్ అవినాష్ రెడ్డి గారిని మరియు ఎమ్ ఎల్ సి



రామసుబ్బారెడ్డి గారిని యర్రగుంట్ల మండల ఉపాధ్యక్షులు శ్రీ మల్లు మోహన్ రెడ్డి గారు మర్యాద పూర్వకం కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు శ్రీ సిరిగిరెడ్డి అంకి రెడ్డి ,కలంకుంట్ల ప్రసాద్ రెడ్డి ,కాకర్ల చెన్నారెడ్డి ,మల్లు మనోహర్ రెడ్డి ,మల్లు మల్లికార్జున్ రెడ్డి బొమ్ము రామకృష్ణ రెడ్డి ,మల్లు వెంకట సాయి కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

# వాళ్ళకు వాళ్ళే దాడి చేసుకొని మాపై నింద మోపితే సహించం

### పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 12వ తారీకు జరగబోవు జడ్పిటిసి ఎన్నికలలో వైసిపి నాయకులు సాక్షి వ్యాన్లు ఏజెంట్లు వాళ్లకు వారే దాడులు చేసుకుని టిడిపి పై నిందలు మోపితే సహించబోమని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు .ఈ సందర్భంగా పులివెందుల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి పులివెందుల కుసాక్షి రిపోర్టర్ లు వచ్చారని,వాళ్ళకు వాళ్ళే దాడి చేసుకొని మాపై నింద వేయడానికి ప్లాన్ చేస్తున్నారని, ముంద స్తుగా మాకు సమాచారం తెలిసిందని, స్వతంత్ర అభ్యర్థులుగా వైకాపా పార్టీ వ్యక్తులే నామినేషన్ వేశారు, వైయస్ కుటుంబ బందువులో నామినేషన్ వేయించారు, వాళ్ళ కుట్రలు చేస్తూ మామీద నిందలు వేస్తున్నారు. పోలీసులు ఎన్నికల కమీషన్ కు విజ్ఞప్తి చేస్తున్నాము,ఆ రోజు ఏం జరిగినా మాకు సంబంధం లేదని,ఓటర్లు షిఫ్టింగ్ విషయం మాకూ తెలియదని, ఒకే గ్రామ పంచాయితీ లో ఓటర్ల మార్పు చేశారని,ఇప్పటికే ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని,ఓటర్ల షిఫ్టింగ్ విషయం ఎన్నికల కమీషన్ చూసు కుంటుందని, ఎన్నికలకు రెండు రోజులు సమ యం ఉందని టిడిపి నాయకులు సమన్వయంతో సజావుగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓట్లు వేసేందుకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు.

# గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నుంచి ప్రతి నెల 9 వ తేదీన ప్రభుత్వ వైద్యశాల కు వచ్చే గర్భవతులు బాలింతలు వైద్యపరీక్షల కు వచ్చే వారికి ఆకలి కడుపుతో వెళ్లకూడదని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కు పులిహోర పెరుగన్నం అరటి పండు ను ఆహారం తీసుకెళ్ళి అందజేయడం జరుగుతుంది. ఆహారం ను వైద్యాధికారి సంపత్ చేతుల మీదుగా అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మం గారి ఆలయం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ముందుకు వచ్చి భోజనం సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య అచారి,సిబ్బంది పవన్ కుమార్ గౌడ్ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరకోనలో భాగవత సప్తహానికి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని వెలిదండ్ల సమీపాన ఉన్న దేవరకోనలో భాగవత భక్త సమాజం ఆధ్వర్యం లో పవిత్రమైన శ్రావణ శనివారం,శ్రావణ పౌర్ణమి సందర్భంగా దేవరకోన హరిహర క్షేత్రంలో భాగవత సప్తాహం,ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోరాజ్య సభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కుమారి యడుగూరు హన్సికా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కుమారి యడుగూరు హన్సికా రెడ్డి ప్రార్థనతో ఈ కార్యక్రమం ప్రారంభించింది అన్నారు. అలాగే ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రామాయణం, మహా భారతం,మహా భాగవతం గ్రంథాలు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతి రూపాలని,సమాజానికి నిత్య దిక్సూచికలని ఆయన కొనియాడారు.ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడు. అని ఆయన అన్నారు. అలాగే ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు.శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు.ప్రహ్లాదుడు, ధృవుడు, అంబరీషుడు, ముచికుందుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షాశాస్త్రమే భాగవతం అని వారికి వివరించారు.ఇది ఒక అమృత భాండాగారం.భక్తితో విన్నా,చదివినా మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు.మహా భాగవతాన్ని మొదట వ్యాస మహర్షి తన కొడుకు శుక మహర్షికి వినిపించాడు.శుక మహర్షి కలియుగ ఆరంభంలో గంగా నది తీరంలో



భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించి పరీక్షిత్ మహారాజుకు వినిపించాడు.తద్వారా పరీక్షిత్ మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని వారు వివరించారు.వ్యాసమహర్షి సంస్కృతం లో మహా భాగవతాన్ని వ్రాయగా భక్త కవి,సహజ కవి బమ్మెర పోతన తెలుగు లోకి ఆంధ్రీకరించారని,పోతన పద్యం రాని తెలుగు వాడు ఉండడని తులసి రెడ్డి అన్నారు.భాగవత సప్తాహం కార్యక్రమానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తున్న యాగంటి బాలకృష్ణ రెడ్డికి కలియుగ నారదుడు అనే బిరుదును భాగవత సమాజం ప్రధానం చేసింది.ఈ కార్యక్రమంలో భాగవతులు వెన్నపూస నారాయణరెడ్డి,శ్రీయుతులు బాల కృష్ణా రెడ్డి,దత్త రాజా మునీంద్ర స్వామి,వెంకట నారాయణ రెడ్డి,కుమారి హన్సిక రెడ్డి,సింగం రామ కృష్ణా రెడ్డి,చెన్న కృష్ణ,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు,వినయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ చర్యలు

### ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి బాబు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి సర్కార్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు మరింత ప్రోత్సాహం అందించేలా జీవో జారీ చేయడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడం రెడ్డి బాబు అన్నారు. శనివారం నగరంలోని ఏపీ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి బాబు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలు, హాస్టళ్లను విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాలు, ఇతర సంఘాలు తనిఖీలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లను కూడా పరిశీలించరాదని పేర్కొనడం సమంజసం కాదన్నారు. వివిధ సంఘాలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సందర్శిస్తుంటే వాళ్లు అంతో ఇంతో భయపడి విద్యార్థులకు, తల్లిదండ్రులకు న్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జీవో తీసుకురావడంతో వారు ఇక విచ్చలవిడిగా ఫీజులు పెంచుతారని అన్నారు. ఇప్పటికే నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదని ఆరోపించారు. అధిక ఫీజులు, బుక్కులు, షూ లు ఇలా ప్రతి ఒక్కటి ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలు,కళాశాలలు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మార్చారని దుయ్యపట్టారు. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లో సామాన్య ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో కట్టడి చేయమనంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని తెలిపారు. ప్రతి ఒక్క జిల్లాలో రూ. 10 లక్షల కోట్లు విద్య ముసుగులో దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనర్హులను టీచర్లుగా నియమించుకొని, విద్యార్థులను బట్టి పట్టి చదివిస్తున్నారని అన్నారు. మార్కులు వస్తున్నాయి కానీ, విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో నైపుణ్యం లేదన్నారు. నారాయణ, చైతన్య పాఠశాలల్లో దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్లు, కళాశాలలు, హాస్టల్లో విద్యార్థి ఇతర సంఘాలకు ప్రవేశం లేదని తెచ్చిన జీవనం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున తమ సంఘం ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు. ఈ సమాజంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు

# పాలకొండల్లో మూడవ శ్రావణ శనివారం అన్నదానం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** మూడవ శ్రావణ శనివారం సందర్భంగా పాలకొండలో వెలసిన శ్రీ లక్ష్మి సమేత పాలకొండ్రాయ స్వామి సన్నిధిలో గత 20 సంవత్సరాలుగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని శ్రీ బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్ర రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపురం ఎమ్మెల్యే శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి హాజరై, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ, ఏటూరు రామచంద్ర రెడ్డి గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని మరికొందరు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి అరెస్టు.

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద శనివారం పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏఎస్ఐ బి ఎన్ మూర్తి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వ్యక్తులను బ్రీత్ అనలైజర్ ద్వారా తనిఖీ చేసి మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, అతని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

# భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట

**శిథిలావస్థలో ఉండే ఆలయాన్ని పునః ప్రారంభం**

**టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ అడ్డగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రావణ శనివారం మూడో వారాన్ని పురస్కరించుకొని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామునే గణపతి పూజ, కలశారాధన, ఆంజనేయస్వామికి కుంకుమార్చన, ఆకు పూజ, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన తదిత కార్యక్రమాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శ్రీ అడ్డ గుట్ట ఆంజనేయ స్వామి గుడి ఏపీ ఎం డి సి మెయిన్స్ వారు దాతల సహాయంతో ఇక్కడ నిర్మించడం జరిగిందన్నారు. ఈ గుడి శిథిలావస్థలో ఉంటే దాతల సహకారంతో పున ప్రారంభించామని ఆయన అన్నారు. గుడిని రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. గతంలో ఇక్కడ ఎంతో వైభవంగా కార్యక్రమాలు జరిగే వందారు. ఇకమీదట ఇక్కడ ప్రతి శనివారం ప్రత్యేక పూజా కార్యక్ర మాలు ఉంటాయన్నారు. అనంతరం భక్త బృందం భజన పాటలు, కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు... వరద నీటి కష్టాలు తీర్చండి..!

**ప్రభుత్వాలు, పాలకులు మారినా  పరిష్కారం శూన్యం**

**చెరువులను తలపిస్తున్న 48 వ డివిజన్ ప్రాంతాలు**



**కడప టౌన్, మేజర్‌న్యూస్** : కడప నగరం 48 వ డివిజన్ పరిధిలో కృపా కాలనీ, బుడగజంగం కాలనీ, రామాంజనేయ నగర్, పరమేశ్వర స్కూల్ వీధి, రామరాజుపల్లి, ఆచారి కాలనీ ప్రాంతాలు మౌలిక సదుపాయాలకు దూరంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన ఇక్కడ కాయకష్టం చేసుకుని జీవించే నిరుపేద ప్రజల పరిస్థితి మారడం లేదు. ఇక్కడ చినుకు పడిందంటే చాలు చిత్తడితో ఈ చిన్నపాటి వర్షానికే చెరువు మయంగా మారాయి. ముఖ్యంగా ఈ ప్రాంతాలలో కొన్ని విధుల్లో రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. అదే విధంగా ఖాళీ స్థలాల్లో మురికి నీరు వరద నీరు నిల్వ వుండటం వల్ల స్థానికులు చాలా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు వృద్ధులు ఈ వరద నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ అధికారులు, పాలకులు స్పందించి ఈ ప్రాంతాలు పర్యటించి మౌలిక వసతులు ,సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

**చిన్నపాటి వర్షానికి చెరువును తలపిస్తోంది:-**



నగరంలోని 48 వ డివిజన్ లో ఉన్న లోతట్టు ప్రాంతాలు చిన్నపాటి వర్షానికే చిగురుటాకులా వణికిపోతున్నాయి. ఈ ప్రాంతాల్లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం ప్రజలు జీవిస్తున్నారు. మరికొందరు యాజక వృత్తి చేసుకుని పొట్టపోసు కుంటున్నారు. కొందరు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఈ డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని మనవి. పేదలు అధికంగా ఉన్న డివిజన్ పై కార్పొరేషన్ పాలక వర్గం తగు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం. అధికారులు మాపై దయ చూపాలి

**ధూపం.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి,**

**- బేడ,బుడగ జంగం సంక్షేమ సంఘం.**

**తమ కాలనీ పై దయ చూపాలి**



జిల్లా ఉన్నతాధికారులు తమ కాలనీ పై దయ చూపాలి. అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాము. మా కాలనీలో పాటు డివిజన్ లోని ప్రజలకు సరైన రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ లేదు. కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్ లు మా సమస్యలు పరిష్కరించాలని అభివృద్ధి పనులు చేయాలని కోరుతున్నాం.

**పి.లక్ష్మి శాంతమ్మ,స్థానికురాలు, కృపా కాలనీ.**

# గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచాలి

**ఎంపీడీవో కేజియా**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** వర్షాలు కురుస్తున్నందున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోకి వెళ్లి ఎక్కడైన నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎంపీపీ గండి భారతి, ఎంపీడీవో కిజియా పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి గురించి వివరించారు. వారు మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ కింద ఎంపికైన మండలంలోని నల్లింగాయపల్లె, పందిళ్లపల్లె, లేటపల్లె, పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, సంబటూరు, సి. రాజుపాలెం గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ తప్పకుండా చేయాలని ఆదేశించరూ, 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో వస్తాయని, గ్రీన్ అంబాజిడర్లకు జీతాలు కూడా చెల్లిస్తామన్నారు. గ్రామాల్లోని ప్రజలకు చెత్త సేకరిస్తున్నా లేదా అని ఐవీఆర్ఎస్ వారు ఫోన్ చేస్తారని, చేయలేదని చెబితే మనం అందరం మాటలు పడాల్సి వస్తోందన్నారు. దీనిపై కమిషనర్ ఎంపీడీవోలు, డీసీవోతో కూడా ప్రతి నెలా రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా సర్పంచులు, ఎంపీటీసీలు ఐవీఆర్ ఫోన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమీత్వం కింద ఎంపికైన చదిపిరాళ్ల, ఎల్లారెడ్డిపల్లె, అప్పారావుపల్లె, సంబటూరు, పాడదుర్తి, కోగటం, జంభాపురం గ్రామాల్లో ఇళ్లను టేపు ద్వారా కొలతలు వేసి పన్నులు వేయాల్సి ఉందన్నారు. అలాగే పీ-4 సర్వే జరుగుతుందని, కార్యదర్శులు పటం తీసుకొని ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని, సర్పంచులు, ఎంపీటీసీలు వారికి సహకరించాలని కోరారు. ఇంట్లో వంటగ్యాస్, విద్యుత్తు, బ్యాంకు ఖాతా, సంపాదించేవారు లేనివారుంటే వీ-శీ సర్వే ద్వారా బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని. పెద్దచెప్పలి ఎంపీటీసీ సభ్యుడు నాగరాజాచారి అధికారుల దృష్టికి తెచ్చారు. స్పందించిన ఏవో సరస్వతి మండలంలో ఎరువుల కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయని, అయితే కొన్ని చోట్ల రైతు సేవా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది మెటర్నిటీ సెలవులో ఉన్నందున అందకపోయి ఉండవచ్చని, వారి స్థానాల్లో బాధ్య సిబ్బందిని నియమించామని వారు రైతులకు అందజేస్తారని వివరించారు. అర్హులైన పేద రైతులకు వందశాతం రాయితీతో పండ్ల తోటలు పెంపకం చేపట్టామని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి ఏపీవో పార్థసారధి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రత్నాచల ఆంజనేయునికి విశేష పూజలు


**భక్తులతో సందడి నెలకున్న కదిరి ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయం**



**పులివెందుల- వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన రత్నాచల ఆంజనేయస్వామి ఆలయం మూడవ శనివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి అర్చకులు మురళీధర్ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. స్వామి వారి భక్తుడు చెదలవాడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మూడవ శనివారం రోజు అన్న ప్రసాద  వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.  నాలుగవ, ఐదవ శనివారాలలో కూడా వివిధ భజన కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్ర మాలు భక్తుల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు  తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అన్నదాన కార్యక్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండలంలోని కణం పల్లె కొట్టాల పలు గ్రామాల నుంచి అనంతపురం జిల్లాలోని పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# తూలసి రెడ్డి క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకుడు

**తులసి రెడ్డిని ఘనంగా సన్మానం - పులివెందుల కాంగ్రెస్ నాయకులు**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఏపీసీసీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడిగా నియమించబడిన సందర్భంగా రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని శనివారం వేంపల్లి వారి నివాసంలో  పులివెందుల కాంగ్రెస్ నాయకులు దేవత నాగ రాజు,సింగం రామ కృష్ణా రెడ్డి,దేవత విజయేంద్ర లు కలిసి దుశాల్వా గజమాలతో  ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూలసి రెడ్డి క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకుడని, ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షించారు. కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# శివ కళ్యాణ్‌కి హస్తం గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించండి

**విజయవంతంగా సాగిన ఇంటింటి ప్రచారం. - కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు - ఎస్.డి .విజయ జ్యోతి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :**  పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో ప్రచారం విజయవంతంగా సాగిందని అని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు  ఎస్.డి .విజయ జ్యోతి తెలిపారు  ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ వారి పల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పిటిసి గా పోటీ చేస్తున్న మొయిల్లా శివ కళ్యాణ్ రెడ్డి కి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు అభ్యర్థించారు  ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎస్. డి. విజయ జ్యోతి మరియు పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి లు మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో కాంగ్రెస్ పార్టీ తరపున వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని ఆయన చేసిన అభివృద్ధి మమ్మల్ని గెలిపిస్తుందని అంతేకాకుండా పులివెందుల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మానందం పడుతున్నారని ప్రతి ఒక్కరి స్పందన చూస్తుంటే కచ్చితంగా మేమే గెలుస్తామని వారు తెలిపారు అంతేకాకుండా నల్గొండ వారి పల్లె పోలింగ్ బూతును మార్చి నల్లపురెడ్డి పల్లెకు పోయి ఓట్లు వేయమని అక్కడ ఉండే ఊరి ప్రజలకు చెప్పడం అధికారులకు సమంజసం కాదని  నల్గొండ పల్లెలో సుమారు 700 ఓట్లు ఉన్నాయని ఊరి ప్రజలందరూ అభిప్రాయం మా పోలింగ్ బూతు ఇక్కడే ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు అంతేకాకుండా ఇక్కడ వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లల తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడతామని చెబుతున్నారు అందువల్ల ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి నల్లగొండ పల్లెలోనే పోలింగ్ బూత్ పెట్టాలని వారు ప్రభుత్వాన్ని  డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి , రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అలీ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీలు మైనుద్దీన్, కమల్ భాష, కడప జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షురాలు సంజయ్ కాంత ,కడప జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్, కడప డివిజన్ ఇంచార్జ్ లు హరి ప్రసాద్,అమీద్, నీలం గఫార్, ముబారక్ భాష, జాబీర్ , చిన్న రహమతుల్లా ఖాన్, షామీర్ హుస్సేన్, కరీం, సిద్ధిక్, జోహార్, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగయ్య, పెండ్లి మరి మండల పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా , పులివెందుల నియోజకవర్గ నాయకులు ఖాదర్ బాషా, లింగాల మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పుల్లూరు భాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు